# చిక్కని చిరుత ఆందోళన వద్దు...

## అప్రమత్తంగా ఉండాలి:
## తూర్పుగోదావరి జిల్లా అటవీ శాఖ అధికారి భరణి



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్ ): చిరుత పులి సంచారం పై ప్రజలు ఆందోళన చెందవద్దని తూర్పుగోదావరి జిల్లా అటవీ శాఖ అధికారి భరణి పేర్కొన్నారు. రాజమండ్రి తూర్పుగోదావరి జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అటవీ శాఖ అధికారి ఎం.వి.ప్రసాద రావు తో కలిసి మాట్లాడారు. ప్రజలు అప్రమత్తం గా వుండాలని విజ్ఞప్తి చేశారు.వదంతులు నమ్మొద్దని స్పష్టం చేశారు. కడియం నర్సరీలు నుండి ఇటు మండపేట మండలం లేదా ఆలమూరు మండలం లో సంచరించే అవకాశాలు ఉన్నాయన్న హెచ్చరిక ల నేపథ్యం లో ఇక్కడ ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. చీకటి సమయాల్లో బయట తిరగవద్దని ఇళ్లలోని ఉండాలని పేర్కొన్నారు. ఇంటి బయట లేదా పశువుల కొట్టాల వద్ద పడుకోవద్దని విజ్ఞప్తి చేశారు. చిరుత పులి సంచరించే ప్రాంతాలకు సమీపంలో వెళ్ళొద్దన్నారు. వ్యవసాయ కార్యకలాపాలు లేదా ఏదైనా ఇతర కార్యకలాపాల సమయంలో కలిసికట్టు గా ఎక్కువ మంది వుండేలా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. వ్యవసాయ క్షేత్రాల్లో కూర్చున్నప్పుడు లేదా వంగి ఉన్నప్పుడు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. పొలాల్లోకి ప్రవేశించే ముందు కొంత పెద్ద శబ్దం చేయాలని పేర్కొన్నారు. చిరుత పులి సంచరించే ప్రాంతాల్లో పశువులను బహిరంగ ప్రదేశాల్లో ఉంచవద్దని పేర్కొన్నారు. ఏదైనా ప్రాంతంలో చిరుత పులి అడుగులు లేదా చిరుత పులి సంచరించే కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. చిరుత పులి కనిపిస్తే దానిని అనుసరించవద్దని పేర్కొన్నారు.వాటిని చంపడం చట్ట విరుద్ధమని హెచ్చరించారు. వన్యప్రాణుల రక్షణ చట్టం 1972 ప్రకారం అటువంటి చర్య ఏదైనా శిక్షర్హం అని హెచ్చరించారు. చిరుతపులు లను వేటాడడం లేదా చంపడం అనేది నాన్ బైబుల్ నేరమని వెల్లడించారు. చిరుత దాడి వల్ల పశువులు చనిపోతే వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అటువంటి జంతువు నష్టానికి అటవీశాఖ అవసరమైన పరిహారం అందజేస్తుందని పేర్కొన్నారు. చిరుత పులి చంపిన పశువులను తాకవద్దన్నారు. వాటి దగ్గరగా ఉండకండి అని పేర్కొన్నారు. చిరుత గురించి తప్పుడు, నకిలీ వార్తలను ప్రసారం చేయవద్దని హెచ్చరించారు. అది సమాజంలో భయాందోళన సృష్టిస్తుందని పేర్కొన్నారు. చిన్నపిల్లలను ఒంటరిగా బయటకు ఆటలకు బహిరంగ ప్రదేశాలకు పంపవద్దని పేర్కొన్నారు. చిరుత పులి సమాచారాన్ని అటవీశాఖ నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలను అప్రమత్తంగా ఉంచుతుందని పేర్కొన్నారు. సంచారం పై ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు . అధికారులు ఇచ్చిన సూచనలను అనుసరించాలని కోరారు. ఎక్కడైనా జాడ తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 18004255909, 9849156162, 9705909066 లకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు.

# గుర్రం జాషువా 129 జయంతి...



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్) : శనివారం ఉదయం 10 గంటలకు రాజమండ్రి గోకవరం బస్టాండ్ నందు మున్సిపల్ కార్పొరేషన్ ఎదురుగా గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి కాంస్య విగ్రహం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు బ్రిటిష్ కౌన్సిల్ మెంబర్గా కార్మిక శాఖ నందు నియమించిన తరువాత మద్రాసు రాష్ట్రం నుండి ఆంధ్రప్రదేశ్ లో పర్యటన భాగంగా రాజమండ్రి విచ్చేసి 80 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మరియు నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా గారి 129 జయంతి... పురష్కరించుకుని కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈకార్యక్రమమునకు ముఖ్య అతిథిగా రాజమండ్రి నగర శాసనసభ్యులు గౌ శ్రీ ఆదిరెడ్డి శ్రీనివాసుగారుని ఈరోజు ఉదయం 9:30 గంటలకు ఆయన నివాసము నందు కలిసి ఆహ్వానించడం జరిగింది అందుకు ఆయన సానుకూలంగా స్పందించి అదేరోజు రాత్రి సుబ్రహ్మణ్యం మైదానంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి సినిమాలు ప్రదర్శించుటకు అలాగే కోటిలింగాల పేట లో గుర్రం జాషువా గారి విగ్రహాన్ని ప్రతిష్టించే విధంగా ఆలోచిస్తానని మాట ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కోరుకొండ చిరంజీవి మొఖమాటి సత్యనారాయణ కాశీ నవీన్ కుమార్ చాపల చినరాజు దారా యేసు రత్నం అజ్జరపు రమేష్ బొర్ర చిన్ని మోతా నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షోభంలోను సంక్షేమం... ఇది మంచి ప్రభుత్వం : ఆదిరెడ్డి



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్) : కూటమి ప్రభుత్వం 100 రోజులు పూర్తిచేసుకున్న వేళ రాష్ట్రవ్యాప్తంగా "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం జోరుగా సాగుతోంది. 100రోజుల్లో ప్రభుత్వం సాధించిన విజయాలపై ప్రజలకు వివరిస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం తాడితోట అంబేద్కర్ నగర్ 7,8,13,14,15వార్డు ఇంచార్జ్ లు ఆధ్వర్యంలోనిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం లో ఏమ్. ఎల్. ఏ ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిధి గా పాల్గొన్నారు.. ఈకార్యక్రమంలో ఆయన ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని అందిస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 100రోజులు అయిన సందర్బంగా ప్రజలకు ఇచ్చిన హామీలకు ప్రాధాన్యత క్రమం లో నెరవేర్చుతు, వాటి ప్రయోజనాలు ప్రజలకు



అందించి, ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకోవడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్రప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశ పెడుతు చివరి లబ్దిదారునివరకు చేరుకునే విధంగా చిత్తశుద్ధి తో అమలు చేస్తుంది అన్నారు... అందుకు నిదర్శనం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం లో వందరోజులు పాలన దానికి ఉదాహరణ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కు భవిష్యత్ లో కుడా మీ సహాయం సహకారాలు, మీ అభిమాన ఇలానే కొనసాగాలని ఆయన కోరారు..అలానే కాశీ నవీన్ కుమార్ తదితరులు మాట్లాడారు.ఈకార్యక్రమంలో కూటమి నాయకులు ఈతలపాటి కృష్ణ, ఈతలపాటిరవిబాబు, వెలుగు కుమారి, బుర్రే సత్యన్నారాయణ, ప్రతాప్,యర్రంశెట్టి రాజకుమార్, బంగారు నాగేశ్వరావు, కారింగి వీర్రాజు,ఇందు,మూర్తి, మహేష్ తదితరులు ఈకార్యక్రమంలో పాల్గున్నారు.

# మాగుంట పార్వతమ్మకు,
# ఘనంగా నివాళులర్పించిన బైరెడ్డి, దారపనేని




ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): ఒంగోలు మాజీ పార్లమెంటు సభ్యులు, కావలి శాసనసభ్యులు మాగుంట పార్వతమ్మ మంగళవారం స్వర్గస్తురాలైనారు. గురువారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి పార్వతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారిరువురు మాట్లాడుతూ మా గుంట పార్వతమ్మ సంపన్న కుటుంబంలో జన్మించిన సేవాగుణం, మానవీయ విలువలతో ప్రజల మనసులో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని, భర్త దివంగత సుబ్బరామిరెడ్డి వారసురాలిగా రాజకీయ ప్రవేశం చేసి అభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు. ఆమె మృతి చెందారన్న వార్త ప్రకాశం జిల్లా వాసులను శోకసముద్రంలో ముంచేసిందన్నారు. 1996లో ఒంగోలు పార్లమెంటు సభ్యురాలిగా, 2014లో కావలి శాసన సభ్యురాలిగా సేవలందించారని దారపనేని, బైరెడ్డి కొనియాడారు. గడ్డం వెంకటరత్నం, మిరియం సుబ్బరాయుడు, కౌలూరి ఖాజా రహమతుల్లా, దారపనేని రాజేంద్ర, నరసింహనాయుడు, నాగరాజు, యర సింగ్ రాయుడు, మట్లె రాహుల్ యాదవ్, వెంకట్ రెడ్డి నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# సబ్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబును
# మర్యాదపూర్వకంగా కలిసిన బైరెడ్డి దారపనేని



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణ ఎస్సై టి. కిషోర్ బాబును గురువారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువతో సన్మానించి, సత్కరించారు. ఈ సందర్భంగా దారపనేని, బైరెడ్డి మాట్లాడుతూ పామూరు పట్టణంలో ప్రధానమైన సమస్య ట్రాఫిక్ సమస్యను నియంత్రించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దారపనేని రాజేంద్ర, పోక నాయుడు బాబు, యర సింగ్ రాయుడు, మట్లే రాహుల్ యాదవ్ పాల్గొన్నారు.

# నూతన తహాశీల్దారుగా బాలకిశోర్ భాధ్యతలు స్వీకరణ



యర్రగొండపాలెం, (శుభోధయం న్యూస్):ఎన్నికల అనంతరం యర్రగొండపాలెం కు ఇద్దరు తహాశీల్దారులను నియమించినప్పటికి వారు విధుల్లో చెరలేదు , ఆతతరువాత వచ్చిన హరిబాబు చేరినప్పటికి ఆయన ఎక్కువ కాలం శెలవులతోనే కాలం వెల్లదీసారు. అయితే ప్రస్తుతం ఆయనకూడ బదీలీపై వెల్లారు, ఈ క్రమంలో నూతన తహాశీలల్దారుగా నెల్లూర జిల్లా కలికిరి మండలంతో తహాశీల్దారుగా విధులు నిర్వహిస్తున్న బాలకిశోర్ ను నియమించారు. ఇక్కడ పనిచేస్తున్నా ఎం .హరిబాబును గుంటూరు జిల్లాకు బదీలీ చెసారు. దీంతో కొత్తగా వచ్చిన బాలకిశోర్ యర్రగొండపాలెం తహాశీల్దారుగా భాధ్యతలను చేపట్టారు, యర్రగొండపాలెం నియోజక వర్గంలోని 5 మండలాలలో ఇదేపరిస్దితి కొనసాగుతుంది , ముఖ్యంగా దోర్నాలమండలంలోకూడ ఎన్నికల అనంతరం ఇద్దరు తహాశీల్దారులనువేసారు, అయిన వారు విధుల్లో చెరకుండగానే వెనుదిరిగారు, దీంతో పెద్దారవీడు తహాశీల్దారు దోర్నాల తహాశీల్దారుగా అదనపు భాధ్యతలు నిర్వహించారు, ఆతరువాత పొదిలిలో డిప్యూటి తహాళశీల్దారుగా పనిచెస్తు పధోన్నతి పొందిన శాంతిని దోర్నాల తహాశీల్దారుగా నియమించారు. ఎందుకో యర్రగొండపాలెం మండలంలోని ఐదు మండలాల అన్ని శాఖలలో అధికారులు రావాలంటే జంకు తుండటం గమనార్హం. ప్రస్తుతం యర్రగొండపాలెం నూతన తహాశీల్దారుగా వచ్చిన బాలకిశోర్ అయిన పూర్తికాలం కొనసాగుతారా, లేక మధ్యలోనే తట్టబుట్ట సర్దెసుకుంటారా అనే చర్చ జరుగుతుంది.

# ఉత్సాహంగా జరిగిన
# వై పాలెం నియోజకవర్గ స్థాయి క్రీడోత్సవాలు



యర్రగొండపాలెం, (శుభోధయం న్యూస్) : మండలానికి చెందిన మహాత్మా జ్యోతీరావు పూలే బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో యర్రగొండపాలెం నియోజకవర్గ స్థాయి క్రీడలను యం ఇ ఓ పి.ఆంజనేయులు ప్రారంభించారు.నియోజకవర్గానికి చెందిన 5 మండలాల నుండి షుమారు 500 విద్యార్థులు క్రీడలలో పాల్గొన్నారు.ముఖ్య అతిథి యం ఇ ఓ ఆంజనేయులు మాట్లాడుతూ క్రీడలు ఉత్సాహం,వినోదం కలిగించడంతో పాటు మానసికాభివృద్ధి, శారీరక దృఢత్వం పెంపొందించటానికి దోహదపడుతాయన్నారు.విద్యార్థులలో స్నేహతత్వం, నాయకత్వ పటిమ, మానవతా విలువలు, క్రమశిక్షణ పెంపుదలకు ఉపకరిస్తాయనీ , ప్రతీ పాఠశాలలలో కూడా పాఠాలే కాకుండా ఆటలు కూడా దినచర్యలో భాగం అయ్యేలా ఉపాధ్యాయులందరూ పాటుపడాలన్నారు. స్నేహపూర్వకంగా ఆటలు ఆడాలనీ క్రమశిక్షణ తో పాల్గొని విజేతలుగా నిలవాలనీ, జిల్లా రాష్ట్రస్థాయి లకు ఎన్నిక కావాలనీ తెలిపారు. ఈరోజు జరిగే కబాడి, కోకో, వాలీ బాల్, షెటిల్ బాల్ పోటీలలో నెగ్గిన విద్యార్థులు రేపటి నుండీ ఒంగోల్లో జరిగే పోటీలకు అర్హులవుతారని తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలానికి దురంగా వున్నప్పటికీ నియోజకవర్గంలోని అన్ని మండలాల వారు ఎక్కువగా పాల్గొనటం అభినందనీయమన్నారు.విద్యార్థులకు క్రీడలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామనీ విద్యార్థులు అన్నిరకాల ఆటలలో భాగస్వాములై విజేతలుగా నిలవాలనీ పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పీడీ లు దామోదర్ రెడ్డి, శ్రీనివాస్ హ్యానే నాయక్, రామ మోహన్ రెడ్డి, రామా నాయక్, మత్తయి పాల్గొన్నారు.

# స్వచ్ఛతహి కార్యక్రమంలో పాల్గొన్న తహసిల్దార్ మురుషద్ అలీ



సిద్ధవటం, సెప్టెంబర్ 26(శుభోదయం న్యూస్) : మండల కేంద్రమైన సిద్ధవటం తాసిల్దార్ కార్యాలయంలో గురువారం స్వచ్ఛత హై కార్యక్రమంలో భాగంగా మండల తాసిల్దార్ ముర్షద్ అలీ, డిప్యూటీ తాసిల్దార్ మాధవి లత, వీఆర్వోలు పాల్గొన్నారు ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఉన్నత అధికారుల ఆదేశాల ప్రకారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుపరిచిన స్వచ్ఛత ఈ కార్యక్రమంలో భాగంగా కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ప్లాస్టిక్ వంటి పదార్థాలు ముళ్ళపదలు చెత్తాచెదారం తొలగించామని ప్రభుత్వ కార్యాలయాలు శుభ్రంగా పెట్టుకోవడం మన లక్ష్యమని ఆయన అన్నారు ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పచ్చదనం పెంచేందుకు మొక్కలు నాటి పర్యావరణాన్ని పెంచాలని ఆయన పేర్కొన్నారు.

# కేతన బోయిన ఆద్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



పిడుగురాళ్ల, (శుభోదయం న్యూస్): భారతీయ జనతా పార్టీ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కేతన బోయిన హనుమంతరావు ఆధ్వర్యంలో పిడుగురాళ్ల కేఎన్ఆర్ విద్యాసంస్థలలో విద్యార్థులకు ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్యశాల సహకారంతో కళాశాలలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పి ఎస్ ఆర్ డిగ్రీ కళాశాల డైరెక్టర్ కోనేటి నరసింహారావు హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ గురజాల నియోజవర్గం పిడుగురాళ్ల పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రవేట్ కళాశాలలో విద్యాసంస్థలలో ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్యశాల ధూళిపాళ్ళ వారి నేతృత్వంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని,ఈ శిబిరంలో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి,అవసరమైన వారికి కళ్ళజోళ్ళు పంపిణీ,శస్త్ర చికిత్స అవసరమైన వారికి ఆర్థిక సహకారం అందించడం ముఖ్య ఉద్దేశం ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి కేతనబోయిన హనుమంతరావు, పిడుగురాళ్ల బిజెపి పట్టణ కార్యదర్శి అత్తలూరి రాము, పి ఎస్ ఆర్ డిగ్రీ కళాశాల డైరెక్టర్స్ కోనేటి నరసింహారావు,బా డిశ మస్తాన్ రావు, నేషనల్ యాంటీ క్రైమ్ అండ్ హ్యూమన్ రైట్స్ ఆఫ్ ఇండియా పల్నాడు జిల్లా శాఖ అధ్యక్షుడు, దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వ్యవస్థాపకులు గరికపాటి శంకర్రావు, మీడియా కోఆర్డినేటర్ కోటా బాబురావు, ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్యశాల కోఆర్డినేటర్ బత్తుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవీ పూజకు వేళాయె..



రెంటచింతల(శుభోదయం న్యూస్): హిందువుల ప్రధాన పండుగలలో విజయదశమి ఒకటి. దసరాగా పిలవబడే ఈ పర్వదినం ముందు తొమ్మిది రాత్రులు దేవిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. శరన్నవరాత్రుల్లో అమ్మవారిని ఒక్కో రోజు ఒక్కో రూపంలో అలంకరించి పూజిస్తారు. తొలి మూడు రోజులు పార్వతిగా, తర్వాతి మూడు రోజులు లక్ష్మీగా, చివరి మూడు రోజులు సరస్వతిగా ఆరాధిస్తారు. నవరాత్రుల్లో దేవిని పూజిస్తే 10 జన్మల పాపాలు తొలగిపోతాయన్నది హిందువుల ప్రగాఢ నమ్మకం. శరన్నవరాత్రుల్లో నవదుర్గల అలంకారంలో పరాశక్తి దర్శనమిస్తుంది.పది రోజులపాటు అట్టహాసంగా నిర్వహించే దసరా ఉత్సవానికి స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయం సిద్ధమైంది. ఆలయంలో అక్టోబర్ 3 నుంచి 12వ తేదీ వరకు దసరా నవరాత్రులు వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ 9 రోజులు అమ్మవారిని వివిధ రూపాలతో అలంకరించి షోడశోపచారాలతో పూజించటం సంప్రదాయం. అమ్మవారి వివిధ రూపాలంకారాలు .. 3వ తేదీ బాల త్రిపుర సుందర దేవి, 4న ధనలక్ష్మి దేవి, 5న గాయత్రీ దేవి, 6న అన్నపూర్ణాదేవి,7వ తేదీ సంతాన లక్ష్మి గా, 8న లలితా పరమేశ్వరి దేవిగా, 9న సరస్వతి దేవిగా, 10వ తేదీ దుర్గాదేవిగా, 11న మహిషాసుర మర్ధిని గా, 12న రజిత కవచధారణి దేవీ అలంకారాలతో భక్తులకు అమ్మవారు దర్శనమివ్వనున్నారు. శరన్నవరాత్రి వేడుకలను రెంటచింతలలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంతో పాటు చౌడేశ్వరి ఆలయం, పాల్వాయి జంక్షన్లో దుర్గాదేవి ఆలయాల్లో వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి.

# విజయవాడ వరదనీటిలో
# తిరిగిన బాలుడు.. కుడి కాలును తీసేసిన వైద్యులు



విజయవాడ: (శుభోదయం న్యూస్) : విజయవాడ వరదనీటిలో తిరిగిన బాలుడు.. కుడి కాలును తీసేసిన వైద్యులు బ్యాక్టిరియా.. వరదనీటిలో తిరిగిన 12 ఏళ్ల కుర్రాడిని అటాక్ చేసింది. శరీరంపై ఎటువంటి గాయాలు లేకుండానే.. బాలుడు శరీరంలోకి ప్రమాదకరమైన బ్యాక్టీరియా ఎంటరవ్వడంపై వైద్యులు కూడా విస్మయాన్ని వ్యక్తం చేస్తున్నారు.12 ఏళ్ల భవదీప్‌ది ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట. సెప్టెంబర్ మొదటి వారంలో విజయవాడను వదరలు ముంచెత్తిన వేళ.. బాబు కుటుంబం ఉండే ఇంట్లోకి వరదనీరు చేరింది. ఆ వరదనీరు తగ్గే వరకు కుటుంబంతో అతడు ఇంట్లోనే ఉన్నాడు. ఇంట్లోని సామాన్లు తడవకుండా అమ్మానాన్నలకు సాయం చేశాడు. అయితే అదే రోజు రాత్రి.. బాబు చలి జ్వరంతో పాటు వణుకుతో బాధపడ్డాడు. వైరల్ ఫీవర్ ఏమో అని స్థానిక ఆర్ఎంపీ దగ్గర చూయించారు. అతను యాంటిబయోటిక్స్ ఇచ్చి ఇంజెక్షన్స్ చేశాడు. అయినా పరిస్థితి కుదుటపడలేదు. ఆ తర్వాత టెస్టులు చేయించగా డెంగ్యూ సోకినట్లు తేలింది. అయితే ఉన్నట్టుండి అకస్మాత్తుగా రెండు కాళ్లు తొడల నుంచి అరికాళ్ల వరకు వాచాయి. దీంతో విజయవాడలోని ఓ పెద్ద ఆస్పత్రికి తీసుకెళ్లారు పేరెంట్స్. అక్కడ టెస్టులు చేసిన డాక్టర్లు నిర్ఘాంతపోయే వార్త చెప్పారు. వారి కుమారుడికి అత్యంత అరుదున 'నెక్రోటైజింగ్ ఫాసియైటిస్' వ్యాధి సోకినట్లు తెలియడంతో.. ఆ తల్లిదండ్రుల ఆవేదన అంతా ఇంతా కాదు. ఈ జబ్బుకు మరో పేరు ఫ్లెష్ ఈటింగ్ డిసీజ్. అంతేకాదు ఈ వ్యాధికి కారణమైన బ్యాక్టీరియా భవదీప్ శరీరంలోకి చొచ్చుకుపోయి.. కండరాలను తినేసింది. దీంతో వెంటనే అప్రమత్తమైన డాక్టర్లు ఇన్‌ఫెక్షన్ మరింత పెరగకుండా.. ఈ నెల 17న కుడి కాలును తొడ భాగం వరకు తొలగించారు. ఎడమ మోకాలి కింద భాగంలో కూడా 30శాతం మేర కండను కూడా సూక్ష్మక్రిములు తినేసినట్లు గుర్తించారు. అయితే మాములుగా ఈ వ్యాధి షుగర్ ఉన్నవారిలో ఎక్కువగా వస్తుంది. కానీ ఎటువంటి గాయాలు లేకుండానే భవదీప్ శరీరంలోకి ప్రమాదకరమైన బ్యాక్టీరియా ఎలా వెళ్లిందనే విషయం డాక్టర్లకు కూడా అంతుచిక్కడం లేదు. భవదీప్ పరిస్థితి తెలిసి.. సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య రూ.10లక్షలు మంజూరుచేయించారు.బాలుడి శరీరంలో కుళ్లిన భాగాల నుంచి తీసిన శాంపిల్స్ టెస్ట్ చేసిన డాక్టర్లు బాడీలోకి ఈ-కోలి, క్లెబిసెల్లా సూక్ష్మక్రిములు వెళ్లినట్లు గుర్తించారు. వరదనీటిలో మురుగునీరు కలిసినప్పుడు ఇలాంటి బ్యాక్టీరియా వ్యాప్తి జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. జ్వరం వచ్చినప్పుడు కాళ్ల వాపులు లాంటివి కనిపిస్తే.. వెంటనే డాక్టర్లను సంప్రదించాలంటున్నారు. ప్రస్తుతం ఐసీయూలో భవదీప్‌కు చికిత్స అందిస్తున్నారు.. అతను పూర్తిగా కోలుకునేందుకు రెండు, మూడు నెలల వరకు సమయం పడుతుందని డాక్టర్లు తెలిపారు.

### చిరుమామిళ్ల మాల్యాద్రి

### కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



లింగసముద్రం, (శుభోదయం న్యూస్ ): మండలంలోని పెంట్రాల పంచాయతీ పరిధిలోని చాగంవారిపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు చిరుమామిళ్ల మాల్యాద్రి తల్లి లక్ష్మమ్మ దశదినకర్మకు గురువారం సాయంత్రం శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరై నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వలేటివారిపాలెం మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, లింగసముద్రం మండల తెలుగురైతు అధ్యక్షులు మద్దెల రామారావు,టిడిపి నాయకులు గొల్లపల్లి వెంకటేశ్వర్లు,కిలారి కొండయ్య,చాగం హాజరత్తయ్య,బాసం మాలకొండయ్య,మద్దెల కోటేశ్వరరావు తదితరులు హాజరయ్యారు.

## బదిలీపై వెళుతున్న అధికారులకు ఘన సన్మానం



కనిగిరి ఆర్సి ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):నిస్వార్థంగా, నిజాయితీగా, ఎంతో గొప్ప సేవలు అందించిన ఫారెస్ట్ రెంజర్ రామిరెడ్డి, కనిగిరి సబ్ రిజిస్టార్ ఆఫీస్ లో సీనియర్ అసిస్టెంట్ రవి బదిలీ పై వెళుతున్న సందర్బంగా గురువారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కనిగిరి యూనిట్ ఆధ్వర్యంలో వారిని శాలువతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు సంఘం అభివృద్ధికి ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేసినందుకు గాను వారి సేవలను కొనియాడారు. భవిష్యత్తులో కూడా వారి సేవలను సంఘానికి కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మంద్రు రమేష్ బాబు,కార్యదర్శి సుబ్రహ్మణ్యం,వైస్ ప్రెసిడెంట్ గోపినాథ్ జాయింట్ సెక్రటరీ మస్తాన్ వలి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఆంధ్ర ప్రదేశ్ టూరిజం

### డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన.....

డాక్టర్ నూకసాని బాలాజీని కలిసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మండల పరిషిత్ గూడూరు కల్పనా రంగనాథ్



లింగసముద్రం, (శుభోదయం న్యూస్ ) : ఆంధ్రప్రదేశ్ టూరిజండెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీని లింగసముద్రం మండల పరిషత్ మాజీ అధ్యక్షురాలు గూడూరి కల్పనా రంగనాథ్ గురువారం ఒంగోలులో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. అదేవిధంగా మేదరమెట్ల పాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కూరపాటి విజయభాస్కర్, పెద్దపవని టిడిపి నాయకులు మధు,నారిశెట్టి వెంకటేశ్వర్లు బాలాజీ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉదయం మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బోడి సురేష్ యాదవ్ పుష్పగుచ్ఛం అందజేసి డాక్టర్ నూకసాని బాలాజీకి ఆయన నివాసంలో శుభాకాంక్షలు తెలియజేశారు.

### సంక్షోభ సమయంలోను

### సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వానికే సాధ్యం

దర్శి ఏడుకొండలు (జనసేన పామూరు మండల అధ్యక్షులు)




ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): వైసీపీ ప్రభుత్వ ఆనాలోజిత విధానాలతో ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా సంక్షోభంలో ఉన్న అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారధ్యంలో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం వేగంగా జరుగుతుందని 100 రోజుల పరిపాలనలోనే రాష్ట్ర ప్రజలకు అవగతం అయిందని కనిగిరి నియోజకవర్గం పామూరు మండల జనసేన అధ్యక్షులు దర్శి ఏడుకొండలు అన్నారు. గురువారం పామూరు పట్టణంలో కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పట్టణంలో టిడిపి బిజెపి జనసేన నాయకుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. వందరోజుల పరిపాలనలో సాధించిన విజయాలను కరపత్రాల రూపంలో ప్రజలకు వివరించారు.

# విశ్వసనీయత కోల్పోయిన జగన్

# కొడాలి నాని లాంటి వారిని ప్రజలు అధః పాతాళానికి తొక్కేశారు

గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము




(స్టేట్ బ్యూరో (శుభోదయం న్యూస్) : (స్టేట్ బ్యూరో (శుభోదయం న్యూస్) : తిరుమలలో లడ్డు ప్రసాదం పవిత్రతపై కొడాలి నాని వైకాపా నేతలు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రెస్మీట్ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజాతో కలిసి మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే రాము. ప్రజలు ఎంతో భక్తి దేవా కొలిచే విగ్రహాలకు అపచారం జరిగితేబొమ్మే కదా అంటూ హేళన చేస్తూ మాట్లాడిన కొడాలి నానికు.... చరిత్ర వాటికున్న పవిత్రత ఏం తెలుస్తుంది. ప్రజలు వరద కష్టాల్లో ఉన్నప్పుడు కానరాని నేతలు. గత ప్రభుత్వ పెద్దలు కమిషన్ల కోసం చేసిన అపచారాన్ని.... వెనకేసుకొచ్చేందుకు మీడియా ముందుకు వచ్చారు. ప్యాకేజీలు తీసుకుంటూ చెప్పే పిచ్చివాగుడులు ఇకనైనా మానేయ్ గుడివాడ వచ్చే ధైర్యం లేదు. ఎం ఒకవేళ వచ్చిన ప్రజలు ముఖం మీదే ఉమ్మేస్తారు. నేనేదో తోపు అంటూ కొడాలి నాని మీడియా ముందు వాగడం కాదు దమ్ముంటే గుడివాడ వచ్చి అక్కడ ప్రజలను పలకరించే ప్రయత్నం చేయాలి. కొడాలి నాని పేరు చెబుతుంటేనే ప్రజలకు ఆవేశం వస్తుంది ప్రజలకు చీత్కారానికి గురైన నువ్వు ఇకనైనా మనిషిగా ప్రవర్తించాలి. కొడాలి నాని చేసిన అరాచకాలు భూకబ్జాలు అవినీతి అంతా బయటకు తీస్తాం. సీఎం చంద్రబాబు పాలనలో విస్తుబోయేలా వైకాపా ప్రభుత్వంలో జరిగిన అరాచకాలు బయటకు వస్తున్నాయి. జగన్ రెడ్డి పాపులారిటీ ను చూసి ఓర్చుకోలేక విష ప్రచారం చేస్తున్నారానడం హాస్యాస్పదం. కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలిచిన చంద్రబాబు ఆకాశమంత ఎత్తులో ఉంటే చేసిన పాపాలు, అపచారాలకు ప్రజలే జగన్ ను ఆయన పార్టీని అధః పాతాళానికి తొక్కేశారు. అలాంటి జగన్ తో మాకు పోటీ ఏంటిప్రజల ఛీత్కారానికి గురైన వ్యక్తులు విశ్వసనియత గురించి మాట్లాడుతున్నారు. 40 సార్లు తిరుపతి వెళ్తే చేతికి కాశీతాడులు కట్టుకుంటే విశ్వాసనీయత రాదుయధా రాజా తథా ప్రజా అన్నట్లు జగన్ బాటలో నడిచిన మూరు?లందరూ ఘోర పరాజయం చవి చూశారు. 53వేలకు పైగా మెజార్టీ తేడాతో ఓడిపోయి కూడా బుద్ధి తెచ్చుకోకుండా కొడాలి నాని పిచ్చివాగుడులు వాగుతున్నాడు. వైకాపా ప్రభుత్వంలో ఆంజనేయ స్వామి విగ్రహ చెయ్యి విరిగితే బొమ్మ చెయ్యి విరిగితే ఏం అవుతుంది అన్నారు. రథం దగ్ధం అయితే మరొకటి చేస్తామన్నారు. పిచ్చి మాటలు మాట్లాడే దరిద్రులకు చరిత్రకు ఉండే గొప్పతనం ఏం తెలుస్తోంది. ఇలాంటి పిచ్చి మాటలు మాట్లాడుతూ..... నేను హిందూ మతానికి బ్రాండ్ అంబాసిడర్ అని కొడాలి నాని ఎలా అంటాడు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది భక్తులు అత్యంత పవిత్రంగా ఆరాధించే తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నిత్యం సిరిసంపదలతో కళకళలాడుతుంది. అంతటి గొప్ప పుణ్యక్షేత్రంలోడబ్బులు ఆదా చెయ్యడానికి నాసిరకం నెయ్యి వాడామని వైకాపా నేతలు చెప్పడం దుర్మార్గం. వారి మూర?త్వానికి కోట్లాదిమంది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి. ఆరాధించే తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నిత్యం సిరిసంపదలతో కళకళలాడుతుంది. అంతటి గొప్ప పుణ్యక్షేత్రంలోడబ్బులు ఆదా చెయ్యడానికి నాసిరకం నెయ్యి వాడామని వైకాపా నేతలు చెప్పడం దుర్మార్గం. వారి మూర?త్వానికి కోట్లాదిమంది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి.

# అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్

వైసిపి అంధకార పరిపాల నుంచి కూటమి ప్రభుత్వ అభివృద్ధి పాలన మొదలైంది

కోటపాటి జనార్దన్ రావు,యారవ శ్రీనివాసులు,పువ్వాడి వెంకటేశ్వర్లు,బొల్లా నరసింహారావు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):రాష్ట్రంలో జన రంజక పాలన మొదలై సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి కూటమి ప్రభుత్వ పాలన వంద రోజులు విజయవంతంగా పూర్తి చేసుకున్నదని, వైసిపి అంధకార పరిపాల నుంచి కూటమి ప్రభుత్వ అభివృద్ధి పాలన వైపు రాష్ట్రం వేగంగా ముందుకు సాగుతుందని రాష్ట్ర టిడిపి కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు, కనిగిరి ఏఎంసీ



చైర్మన్ యారవ శ్రీనివాసులు, మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు లు అన్నారు.

### ఇది మంచి ప్రభుత్వం అంటున్న రాష్ట్ర ప్రజలు





ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం పామూరు పట్టణంలో స్థానిక నాయకులతో కలిసి వారు భారీ ర్యాలీ నిర్వహించారు. వంద రోజులలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాల కరపత్రాలను పంపిణీ చేశారు. గత వైసిపి ప్రభుత్వ విధానాలతో అస్తవ్యస్తంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తయారైందనీ, అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుందని, అభివృద్ధి సంక్షేమం వేగంగా జరుగుతుందని వారు అన్నారు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెగా డీఎస్సీ ప్రకటించి 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులను నోటిఫికేషన్ ఇచ్చిన ఘనత కూటమిదే అన్నారు. పేదలకు ఐదు రూపాయలకే అన్నం పెట్టడానికి రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో అన్న క్యాంటీన్లు ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ ద్వారా రైతులకు నష్టం కలిగే అవకాశం ఉన్నందున ఆ యాక్ట్ ను కూటమి ప్రభుత్వ వెంటనే రద్దు చేసిందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యారవ శ్రీనివాసులు, పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు, మెంటా నరసింహారావు, ఉప్పలపాటి హరిబాబు, పందిటి హరీష్, తడికమల్ల సుబ్బారావు, దారపనేని కొండబాబు, కోటిరెడ్డి, బిల్డర్ పువ్వాడి వెంకటేశ్వర్లు, పిడుగు శ్రీనివాసులు, వాయునేని రాఘవ, కావేరి రసూల్, కొండిశెట్టి రమణయ్య, దర్శి ఏడుకొండలు, ఎలమందల రహీముల్లా, ఆర్ఆర్ రఫీ, మద్దిశెట్టి రమాదేవి, షేక్ లునా జబీన్, జగదాభి రవణమ్మ, సరాబు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

### పెండేకల్లు ఆర్ ఎస్ లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

టిడిపి నాయకులు చాంద్ బాషా....





తుగ్గలి, సెప్టెంబర్ 26, (శుభోదయం న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కెఈ. శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంను గురువారం మండల పరిధిలోని పెండేకల్ ఆర్ఎస్ లో టిడిపి నాయకులు చాంద్ భాషా ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లోనికి విస్తృతంగా దూసుకెళ్తూ ఈ వంద రోజుల్లో చేపట్టిన అటువంటి సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ పెండేకలఆర్ఎస్ లో చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం చేసిన కార్యక్రమంలో ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో, తెగదొడ్డి రఫీ , బయలూరి మాబు , ఎంపిపి స్కూలు చైర్మెన్ భాను , పుటకల రాముడు , సైకిల్ షాప్ రఫీ , సచివాలయ సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

### టిడిపి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం....



తుగ్గలి, (శుభోదయం న్యూస్) : టిడిపి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజల కు సమన్యాయం జరుగుతుందని నీటి సంఘం మాజీ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, టిడిపి నాయకులు కొత్తూరు చక్రపాణి, నక్కల రమేష్, పార్టీ మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు, ఉపాధ్యక్షులు కొట్టాల వెంకటరాముడు లు అన్నారు. గురువారం పగిడిరాయి గ్రామంలో మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం పై స్థానిక టిడిపి నాయకులు సచివాలయ ఉద్యోగులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలలో ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేయడం జరుగుతుందన్నారు. పింఛన్లను లు రూ 4 వేల కు పెంచడం ,వికలాంగుల పింఛన్లు రూ 6 వేలు కు పెంచడం జరిగిందని ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే కెఈ శ్యాం కుమార్ ప్రజా సమస్యల పరిష్కరించేందుకు నిత్యం చేస్తున్నారని అన్నారు .ఈ కార్యక్రమంలో వీఆర్వో రంగన్న, డిజిటల్ అసిస్టెంట్ గోపాల్ నాయక్, హెల్త్ కార్యదర్శి అంజలి, టిడిపి నాయకులు ఎర్ర మీసాల సుంకయ్య ,డీలర్ రంగస్వామి, గుండమ్మయ్య, నాగార్జున్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీకి ఎంపిక.....



తుగ్గలి, (శుభోదయం న్యూస్) : రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు జిల్లా పరిషత్ పాఠశాల ఆర్ఎస్ పెండేకల్ విద్యార్థిని విద్యార్థులు ఎంపికైన ట్లు వ్యాయామం ఉపాధ్యాయలు పాండు రంగ తెలిపారు.ఈనెల 21వ తేదీన కర్నూల్ లో జరిగిన ఎస్ జి ఎఫ్ సెలక్షన్స్ లో అండర్ 17 ఫుట్బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ట్లు వ్యాయామ ఉపాధ్యా డు పాండు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి.దీపిక, ఏ రాజేష్ వీరిద్దరూ ఈనెల 28వ తేదీ నుండి వినుకొండ లో జరిగే రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలలో కర్నూలు జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు.ఈ ఎంపిక పట్ల ప్రధానోపాధ్యాయుడు ఎంకే నరేంద్ర ప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ పాండురంగరాజు,విద్యా కమిటీ చైర్మన్ ఎస్ అమీనా బేగం హర్షం వ్యక్తం చేశారు.అలాగే గ్రామ పెద్దలు పాఠశాల ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

# సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వానికే సాధ్యం

## యారవ శ్రీనివాసులు(ఏఎంసీ చైర్మన్ కనిగిరి)



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): వైసీపీ ప్రభుత్వ ఆనాలోజిత విధానాలతో ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా సంక్షోభంలో ఉన్న అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారధ్యంలో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం వేగంగా జరుగుతుందని 100 రోజుల పరిపాలనలోనే రాష్ట్ర ప్రజలకు అవగతం అయిందని కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు అన్నారు. గురువారం పామూరు పట్టణంలో కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పట్టణంలో టిడిపి బిజెపి జనసేన నాయకుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. వందరోజుల పరిపాలనలో సాధించిన విజయాలను కరపత్రాల రూపంలో ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మెంటా నరసింహారావు, శ్రీనివాసులు రెడ్డి, నాగరాజు, మున్నా తదితరులు పాల్గొన్నారు.

# అంధకారం నుంచి అభివృద్ధివైపు వేగంగా ఆంధ్రప్రదేశ్ అడుగులు

## దేవవరపు మాల్యాద్రి, పాలపర్తి రమణయ్య



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): వైసీపీ ప్రభుత్వ ఆనాలోజిత విధానాలతో ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా సంక్షోభంలో ఉన్న అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారధ్యంలో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం వేగంగా జరుగుతుందని 100 రోజుల పరిపాలనలోనే రాష్ట్ర ప్రజలకు అవగతం అయిందని పామూరు మండల సీనియర్ టిడిపి నాయకులు దేవరపు మాల్యాద్రి, గోపాలపురం టిడిపి నాయకులు పాలపర్తి రమణయ్య లు అన్నారు. గురువారం పామూరు పట్టణంలో కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పట్టణంలో టిడిపి బిజెపి జనసేన నాయకుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. వందరోజుల పరిపాలనలో సాధించిన విజయాలను కరపత్రాల రూపంలో ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మెంటా నరసింహారావు, వాయినేని రాఘవ, మితికాల నారాయణ, శ్రీనివాసులు రెడ్డి, నాగరాజు, మున్నా, సరాబు చంద్ర తదితరులు పాల్గొన్నారు

# విధులకు హాజరు కాని సచివాలయ సిబ్బంది

## ఆందోళనలో యువత ప్రజలు




బుచ్చియ్యపేట (శుభోదయం న్యూస్): బుచ్చయ్యపేట మండలం కోమల్లపూడి చివర బుదిరెడ్లపాలెం గ్రామంలో ఉన్నటువంటి సచివాల సిబ్బంది చాలా నిర్లక్ష్యంగా విధులను నిర్వర్తిస్తున్నారు టైం కి విధులకు హాజరు కాకుండా. నచ్చినప్పుడు డ్యూటీ కి వస్తున్నారు లేకపోతే మానేస్తారు.పంచాయతీ కార్యదర్శి కూడా పట్టించుకోని పరిస్థితి ఏర్పడింది ప్రతిరోజు 11 గంటల నుండి 12 గంటల మధ్యలో పారిశుద్ధ్య కార్మికుడు తలుపులు తాళాలు తీసి గంట సేపు కూర్చొని వెళ్ళిపోతాడు. సచివాలయం వుండేది ఒక్క చోట సిబ్బంది ఫోన్ పట్టుకొని ఆడుకునేది మరో చోట.. గ్రామంలో కనీసం పారిశుధ్యం కూడా చేయించని పరిస్థితి ఏర్పడింది. గ్రామంలో యువత పంచాయతీ కార్యదర్శి ఫోన్ చేసి సచివాలయం లోకి ఎందుకు రాలేదు అని అడిగితే సిగ్నల్ లేదు అందుకే రాలేదు అని కారణాలు చెబుతున్నారు స్థానిక. యువత డబ్బులు కూడుకొని ఫైబర్ నెట్ వేయించారు ఆయన సరే సచివాల సిబ్బంది పని చేయడానికి రావడం లేదు గ్రామంలో చాలా పనులు చేయించుకోవడానికి యువత వృద్ధులు ఎదురుచూస్తున్నారు. మొటూరు గోవింద.యున్నంశెట్టి సన్యాసినాయుడు మొటూరు బాలాజీ గండెం చిన్నారి గత పది రోజులుగా ఓబీసీ కెస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్ల కోసం సచివాలయాలు చుట్టూ ప్రదక్షణలో చేసిన సచివాలయ సిబ్బంది పట్టించుకోలేని వైనం ఏర్పడింది కనీసం ఫోన్ కి సమాధానం కూడా ఇవ్వడం లేదనీ వాపోతున్నారు దయచేసి ఉన్నత అధికారులు స్పందించి సచివాలయ సిబ్బంది సకాలంలో విధులకు హాజరు అయ్యే చర్యలు తీసుకుని ప్రజలకు అందుబాటులో ఉండాలని పలువురు వాపోతున్నారు

# అబ్బుర పరచిన హిందీ దినోత్సవ వేడుకలు



బుచ్చియ్యపేట (శుభోదయం న్యూస్):దిబ్బిడి విద్యార్థుల పాలిట దివ్య జ్యోతి, మాతృ భూమి భాష, రాజ్య భాష ఐన హిందీ భాష విస్తరణకు, భోధనకు విశేష కృషిచేస్తున్నా, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు గ్రహీత కోణతాల ఎర్ని వెంకట కుమార్ సేవలు కడు స్లాఘనీయమైనవి అని జిల్లా పరిషత్ ఉన్నత పాఠాశాల ప్రధానోపాధ్యాయులు కేతిరెడ్డి సత్యారావు అన్నారు. జాతీయ హిందీ భాషా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హిందీ భాష వ్యాప్తికి కృషి చేసిన మరియు హిందీ సాహిత్య విస్తరణకు కృషి చేసిన రాంచంద్ర శుక్లా, కబీర్ దాస్, మీరాబాయి చిత్రపటాలకు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలుగు భాష మాతృభాష కి ఎంత ప్రాధాన్యత ఉందో, మాతృ భూమి భాష హిందీ భాషకు అంతే ప్రాధాన్యత ఉన్నదని సత్యారావు గారు అన్నారు. ఈ సందర్భంగా హిందీ భాష పై ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో హిందీ భాషపట్ల ప్రాధాన్యతను పెంచేవిధంగా వున్నాయి. ఎపుడు అమాయకంగా, ఆకతాయి తనం గా కనిపించే విద్యార్థుల్లో ఇటువంటి టాలెంట్ ఉందని సత్యారావు ఉపాధ్యాయులు ఆశ్చర్యానికి లోనయ్యారు. విద్యార్థుల్లో ఇటీవంటి ప్రతిభను వెలికితీసిన హిందీ మాష్టారు కుమార్ సాంస్కృతిక కార్యక్రమాలకు సిద్ధం చేసిన, వర్క్ ఎడ్యుకేషన్ ఇంస్ట్రక్టర్ భాను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సత్కరించి, అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఒమ్మి అప్పారావు వ్యాఖ్యనం నడుమ, విద్యార్థుల కేరింతలతో కార్యక్రమం చక్కగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు డి. వి జె. అప్పారావు, వెంకట్ , పద్మావతి , అనసూయ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కంద్రా మాల్యాద్రి తండ్రి సోమయ్యకు నివాళులర్పించిన కందుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ఇంటూరి



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని చుట్టుగుంటలో గురువారం పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు, పార్టీ సీనియర్ నాయకుడు కంద్రా మాల్యాద్రి తండ్రి సోమయ్య దశదినకర్మకు హాజరై నివాళులర్పించిన కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు.అనంతరం కందుకూరు మండలం ఓగూరు గ్రామంలో.ఒంగోలు డైరీ మాజీ చైర్మన్, పార్టీ సీనియర్ నాయకుడు చల్లా శ్రీనివాసరావు తల్లి లక్ష్మమ్మ దశదినకర్మకు హాజరై నివాళులర్పించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఒంగోలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు మరియు రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన డాక్టర్ నూకసాని బాలాజీ ఇతర ప్రముఖులు హాజరయ్యారు. కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల టిడిపి అధ్యక్షులు నార్నే రోశయ్య, వలేటివారిపాలెం మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పలువురు టీడీపీ నాయకులు హాజరై చల్లా శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# అభివృద్ధి పథంలో తూర్పు కోడిగుడ్లపాడు

## పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన టిడిపి నాయకులు



ప్రకాశం జిల్లా బ్యూరో,(శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు పంచాయతీ పరిధిలో సర్పంచ్ దారపనేని కొండబాబు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు పలు



అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. ముఖ్యంగా జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కొళాయి మరియు సిమెంట్ రోడ్లను పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు, బొల్లా నరసింహారావులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఏం తల్లి నీకు పెన్షన్ ఎంత వస్తుంది చంద్రబాబు దయతో 4000 వస్తుంది అన్నా



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కూటమి ప్రభుత్వ మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు, కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు, టిడిపి మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, సయ్యద్ అమీర్ బాబు ల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. వందరోజుల కూటమి ప్రభుత్వ పరిపాలనలో సాధించిన విజయాల కరపత్రాలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిరు వ్యాపారం చేస్తున్న మహిళను రాష్ట్ర కార్యదర్శి ఆప్యాయంగా పిలిచి ఏం తల్లి నీకు పెన్షన్ ఎంత వస్తుంది అని అడిగారు ఆమె సంతోషంగా చంద్రబాబు నాయుడు దయతో 3000 గా ఉన్న పెన్షన్ ఒకేసారి 4000గా వస్తుందని ఆమె సంతోషంతో అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# అంధకారం నుంచి అభివృద్ధివైపు వేగంగా ఆంధ్రప్రదేశ్ అడుగులు : ఆకుపాటి వెంకటేష్



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): వైసీపీ ప్రభుత్వ ఆనాలోజిత విధానాలతో ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా సంక్షోభంలో ఉన్న అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారధ్యంలో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం వేగంగా జరుగుతుందని 100



రోజుల పరిపాలనలోనే రాష్ట్ర ప్రజలకు అవగతం అయిందని కనిగిరి నియోజకవర్గం పామూరు టిడిపి యువ నాయకులు రెండవ ఎంపీటీసీ డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ అన్నారు. గురువారం పామూరు పట్టణంలో కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పట్టణంలో టిడిపి బిజెపి జనసేన నాయకుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. వందరోజుల పరిపాలనలో సాధించిన విజయాలను కరపత్రాల రూపంలో ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆకుపాటి మిత్రులు, మెంటా నరసింహారావు, వాయినేని రాఘవ, మితికాల నారాయణ, శ్రీనివాసులు రెడ్డి, నాగరాజు, మున్నా , సరాబు చంద్ర, సచివాలయ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి సీనియర్ నాయకులు, ఒంగోలు డైరీ మాజీ చల్లా శ్రీనివాసులు తల్లి లక్ష్మమ్మ దశదినకర్మకి నివాళర్పించిన పలువురు ఎమ్మెల్యేలు



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):కందుకూరు మండలం ఓగూరు గ్రామం నందు



టిడిపి సీనియర్ నాయకులు, ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసులు గారి తల్లి లక్ష్మమ్మ దశదినకర్మకి గురువారం సాయంత్రం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్,ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్,కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కనిగిరి శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి,సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ ఇంకా పలువురు నేతలు లక్ష్మమ్మ చిత్రపటానికి నివాళులర్పించి, చల్లా శ్రీనివాసరావు ను పరామర్శించారు.

# బహుజనుల పోరాట స్ఫూర్తి దాయక చిట్యాల చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు




రామగుండం, సెప్టెంబర్26, (శుభోదయం న్యూస్): పాలకుర్తి, రామగుండం. మండలం ఎఫ్ సి ఐ. జి పి గేటు మడలేశ్వర్ రజక సంఘం ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా జిపి గేట్ ఎఫ్ సి ఐ లో.బహుజన నాయకుల ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ గారికి ఘన జయంతి ఉత్సవాలు నిర్వహించారు. పెద్దపెల్లి జిల్లా టి ఆర్ ఆర్ ఎస్. రాష్ట్ర రజక సంఘం వ్యవస్థాపక. రామగుండం గోదావరిఖని కోర్టు చౌరస్తా.చాకలి ఐలమ్మ విగ్రహ వ్యవస్థాపక నాయకులు. అధ్యక్షులు. పాలడుగుల కనకయ్య మాట్లాడుతూతెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం,కనబరిచిన తెగువ ప్రస్తుత సమాజానికి మరియు భవిష్యత్ తరాల వారికి స్ఫూర్తిదాయకం చిట్యాల ఐలమ్మ చేసిన పోరాటాలు తలుస్తూ స్మరించుకుంటూ పూలమాలలు వేసి జయంతి కార్యక్రమాలు.నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ్నగర్ మడలేశ్వర రజక సంఘం.గౌరవ అధ్యక్షులు నగునూరు కనకయ్య. ఉపాధ్యక్షులు పున్నం



కుమార్ ఆధ్వర్యంలో రామగుండం కార్పొరేషన్ రజక సేవా సంఘం ప్రధాన కార్యదర్శి. బొడ్డుపల్లి నారాయణ. మడలేశ్వర రజక సంఘం అధ్యక్షులు. రాపాల మల్లయ్య ముఖ్యర భూమయ్య సిపెల్లి కొమురయ్య. నేరెళ్ల ఆశ పొట్లచెర్ల మల్లక్క రామగుండం దురిసెట్టి శ్రీనివాస్ గ్రామ పంచాయతీ. కార్పొరేషన్. నాయకులు చిటబోయిన.రాజ్ కుమార్.ఆడపు రాజేశం బోర్ల శ్రీనివాస్ ప్రభంజన్ రెడ్డి కన్నూరి శంకర్. బోట్ల స్వామి. కిష్ట స్వామి. బోట్ల పోషం మేకల రామస్వామి దెబ్బట శ్రీనివాస్, ఎఫ్సీఐ నాయకులు.కందుల సతీష్ మానాల ప్రభాకర్ పండ్ల లక్ష్మయ్య గిరిని కుమార్ బండారి ప్రసాద్ భానుచందర్ శిలవేణి రవి గాజుల నర్సింగ్ సమ్మెట సురేష్ షరీఫ్ పాషా గౌస్ బండి సాయి, శ్యామ్, మాధవరావు, రాంబంటు,శ్రీనివాస్, కార్పొరేషన్ పెద్దమనుషులు. బహుజన నాయకత్వం వహిస్తూ ఈ చాకలి ఐలమ్మ గారి 129 వ జయంతి. ఘనంగా కుల సంఘాల పార్టీల నాయకులు రజక సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా చిట్యాల చాకలి ఐలమ్మ జయంతిని నిర్వహించుకొని చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ చేసిన బహుజన నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

